## అభివృద్ధే విజయానికి నాంది

◆ జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ◆ మాదారంలో ఎన్నికల ప్రచారం



మహిళలకు మ్యానిఫెస్టోను వివరిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

ఊర్కొండ, నవంబర్ 1: సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే పార్టీ విజయానికి నాంది అని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మాదారంలో బుధవారం ఎంపీపీ రాధ అధ్యక్షతన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులతో మాదారం గులాబీమయమైంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 60 ఏండ్లుగా ఏ ప్రభుత్వం చేయలేని అభివృద్ధి పనులను బీఆర్ఎస్ ప్రభుత్వం చేసి చూయించిందని.. తెలంగాణలో ప్రతి గ్రామాన్ని రూపురేఖలు మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కరంట్ కష్టాల కాంగ్రెస్ కావాలా.. నిరంతర వెలుగుల బీఆర్ఎస్ కావాలా అని ఎమ్మెల్యే రైతులను ప్రశ్నించారు. ఎమ్మెల్యే కొందరు మహిళలతో మాట్లాడుతూ. సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వంలో మహిళలకు మరింత ప్రాధాన్యతను కల్పిస్తూ సౌభాగ్యలక్ష్మి పథకం కింద ప్రతినెలా రూ.3వేలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే గ్రామంలో వీధుల్లో తిరుగుతూ గ్రామదేవతలకు కొబ్బరికాయలు కొట్టి ప్రచారం ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అరుణ్‌కుమార్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వీరారెడ్డి, సీనియర్ నాయకులు గోపాల్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, గిరినాయక్, రవీందర్, శేఖర్ యాదవ్, మండల ప్రజాప్రతినిధులు, రాష్ట్రనాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌వి హత్యా రాజకీయాలు

ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలకు పాల్పడుతుందనీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి విమర్శించారు. బుధవారం ఊర్కొండ మండలంలోని మాదారంలో ధ్యాప అల్వాల్‌రెడ్డి నివాసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే రాష్ట్రం అంధకారమవుతుందని దుయ్యబట్టారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి కల్లార కనిపిస్తుందన్నారు. ప్రజాసంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేసే సీఎం కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వచ్చేలా ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. సమావేశంలో ఎంపీపీ రాధ, వైస్ ఎంపీపీ అరుణ్‌కుమార్‌రెడ్డి, రైతుబంధు సమితి అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ మృతికి సంతాపం

మిడ్జిల్, నవంబర్ 1: మండలంలోని మున్ననూర్ మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి బుధవారం తెల్లవారుజామున మృతిచెందాడు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి స్థానిక నాయకులతో కలిసి పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళ్ఘురించారు. వెంకట్‌రెడ్డి అకాల మృతి చాలా బాధాకరమని కుటుంబ సభ్యులను ఓదార్చరారు. ఎమ్మెల్యేవెంట ఎంపీపీ సుదర్శన్, జెడ్పీటీసీ శశిరేఖ, బాలు, జగన్‌గౌడ్, బాలయ్య తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్‌లోనే సముచిత గౌరవం

రాజాపుర్, నవంబర్ 1: బీఆర్ఎస్‌లోనే అందరికీ సముచిత గౌరవం దక్కుతుందని జెడ్పీటీసీ మోహన్‌నాయక్, వైస్ఎంపీపీ మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ నాయకులు లింగం, గుండ్లపొట్లపల్లి నాగరాజు, ఖానాపుర్ షబ్బీర్ దొండ్లపల్లి ఎంపీటీసీ అభిమన్యురెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే మన ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. 9ఏండ్ల కాలంలో మండలంలోని ప్రతి గ్రామం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ నర్సింహులు, దేవేందర్, శ్రీనివాస్, శేఖర్, ముస్తాఫా, రమేశ్, నజీమ్, తిరుపతయ్య, యాదగిరి పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన యూత్ కాంగ్రెస్ నాయకులు

# ఇంటింటికీ బీఆర్ఎస్ మ్యానిఫెస్టో

◆ కారు గుర్తుకు ఓటేసి అభివృద్ధికి తోడ్పడాలి

◆ బీఆర్ఎస్‌శ్రేణుల విస్తృత ప్రచారం



రంగారెడ్డిగూడలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



బాలా నగర్‌లో ప్రచారం చేస్తున్న జెడ్పీ టీసీ కల్యాణి, బీఆర్ఎస్ నాయకులు



జడ్చర్ల 14వ వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జడ్చర్లటౌన్, నవంబర్ 1: అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచాక బీఆర్ఎస్ అమలు చేయనున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు గడపగడపకూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు బుధవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి మరోసారి ఎమ్మెల్యేగా లక్ష్మారెడ్డి గెలిపించి అభివృద్ధికి సహకరించాలని ఓటర్లను కోరారు. ఇంటింటికీ ప్రచారంతోపాటు వ్యాపార సముదాయాల వద్దకెళ్లి వ్యాపారులను కలసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. జడ్చర్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులను గురించి వివరించారు. బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటి ప్రచారానికి అపూర్వస్పందన కనిపించింది. కార్యక్రమంలో కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు తప్పవు

బాలానగర్, నవంబర్ 1: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ప్రజలకు మరోసారి కష్టాలు తప్పవని జెడ్పీటీసీ జర్పుల కల్యాణి అన్నారు. మండల కేంద్రంలో పలు వార్డుల్లో బుధవారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. మండలంలోని హేమాజీపూర్, గాంధీపాలెం, లింగారంలో బీఆర్ఎస్ యూత్ వింగ్ మండలాధ్యక్షుడు సుప్ప ప్రకాశ్ ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో గిరిజన రాష్ట్ర నాయకుడు లక్ష్మణ్‌నాయక్, వైస్ ఎంపీపీ వెంకటాచారి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాసరావు, కార్మిక విభాగం మండలాధ్యక్షుడు గుడిసెల యాదయ్య, యూత్ వింగ్ మండల ప్రధాన కార్యదర్శి సూరిముదిరాజ్, గ్రామాధ్యక్షుడు రవికుమార్, ఏఎంసీ డైరెక్టర్ నర్సింహులు, గణేశ్ గౌడ్, సుధాకర్, కృష్ణయ్య, యాదయ్య, శివ, లింగం, ఆదిత్య, మహిళలు తదితరులు ఉన్నారు.

### పేదలను ఆదుకునేది బీఆర్ఎస్సే..

రాజాపుర్, నవంబర్ 1: పేదలకు ఏకష్టం వచ్చినా కడుపున పెట్టి చూసుకునేది కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వమేనని జెడ్పీటీసీ మోహన్‌నాయక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీశైలం యాదవ్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని రంగారెడ్డిగూడలో బీఆర్ఎస్ నాయకులు గ్రామస్తులతో కలసి ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు బచ్చిరెడ్డి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు నర్సింహులు, సేవాలాల్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, ఎంపీటీసీ అభిమన్యురెడ్డి, యూత్‌వింగ్ మండలాధ్యక్షుడు వెంకటేశ్, ఏఎంసీ డైరెక్టర్ తిరుపతయ్య, వెంకట్‌నాయక్, శ్రీనివాస్, శేఖర్, సత్యయ్య, రమేశ్‌నాయక్, మహేశ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాలే పార్టీని గెలిపిస్తాయి

మిడ్జిల్, నవంబర్ 1: బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు పార్టీని గెలుపిస్తాయని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాండు, ఎంపీపీ సుదర్శన్ అన్నారు. బుధవారం మండలంలోని మున్ననూర్, రాణిపేట, వల్లబురావుపల్లి, ఈదుల బావితండా, బోయిన్‌పల్లి తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో సుధాబాల్‌రెడ్డి, శ్రీనివాసులు గుప్తా, నారాయణరెడ్డి, శ్రీనివాసులు, నిరంజన్, భద్రయ్య, ప్రతాప్‌రెడ్డి, బుచ్చయ్య, భాస్కర్, అంబచారి, జగదీశ్, బంగారు, భీమ్‌రాజు, నవీనా చారి, బుచ్చయ్య, వీరారెడ్డి, వెంకటయ్య, రాము, నర్సింహ, లక్ష్మణ్‌పవర్, విజయ్‌నాయక్ తదితరులు ఉన్నారు.

### ముమ్మరంగా ఇంటింటి ప్రచారం

నవాబ్‌పేట, నవంబర్1: మండల కేంద్రంతోపాటు యన్మన్‌గండ్ల, దేపల్లి, కాకర్జాల, కారుకొండలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు బుధవారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు గోపాల్‌గౌడ్, జయమ్మ, లత, అలివేలు, లక్ష్మమ్మ, యూత్‌వింగ్ అధ్యక్షుడు శ్రీను, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### జడ్చర్ల మండలంలో..

జడ్చర్ల, అక్టోబర్ 1: మండలంలో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తరపున పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గంగాపుర్‌లో మార్కెట్ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించగా, తంగెళ్లపల్లిలో సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్, ముడా డైరెక్టర్ ఇంతియాజ్‌ఖాన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.



కాకర్జాలలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



ఈదులబావితండాలో ప్రచారం చేస్తున్న నాయకులు



గంగాపూర్‌లో ప్రచారం చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి

# ఉదండాపూర్ టన్నెల్ మహాద్భుతం

◆ సీఎం కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతారు

◆ బీఆర్ఎస్ జిల్లా నాయకుడు నాగిరెడ్డి



ఉదండాపూర్ టన్నెల్ పనులను పరిశీలిస్తున్న కూడూరు గ్రామస్తులు

నవాబ్‌పేట, నవంబర్ 1: ఉదండాపుర్ రిజర్వాయర్ నిర్మాణంలో భాగంగా నిర్మించిన టన్నెల్(సొరంగ మార్గం) పనులు మహా అద్భుతంగా ఉన్నాయని బీఆర్ఎస్ జిల్లా యువనాయకుడు పట్లోళ్ల నాగిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం కూచూర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామప్రజలు సుమారుగా 200మంది నాగిరెడ్డి ఆధ్వర్యంలో టన్నెల్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసి గ్రామస్తులు సుమారుగా 15కిలో మీటర్ల మేర టన్నెల్‌లో పర్యటించి పరిశీలించారు. ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడమే అద్భుతమైతే..భూమి అంతర్భాగులో సొరంగం ఏర్పాటు చేసి దాని ద్వారా నీరు తరలించడమనేది.. మహా అద్భుతమని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రజలంతా ఈ అద్భుతమైన పనులను తిలకించాలని కోరారు. ప్రాజెక్టు నిర్మాణం చేపట్టిన సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చరిత్రలో నిలిచిపోతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మమ్మ, ఎంపీటీసీ విజయశ్రీ, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డపెండ్లికి ఆర్థికసాయం

బాలానగర్, నవంబర్ 1: మండలంలోని ఉడిత్యాలకు చెందిన సలీమ్ కూతురు సయాబేగం వివాహానికి బీఆర్ఎస్ నాయకుడు శ్రీధర్‌గౌడ్ రూ.11వేలు ఆర్థిక సాయం అందజేశారు. బుధవారం సలీమ్ కుటుంబ సభ్యుల ఇంటికి వెళ్లి ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నరేందర్, శేఖర్, లింగం యాదవ్, సాయిధర్‌గౌడ్, జైపాల్, శివకుమార్, వాహేద్, కృష్ణ, నరేశ్, యాదయ్య, వెంకటేశ్, నరేశ్, రంగయ్య, యుసాఫ్, హుస్సేన్ న్నారు.



ఆర్థికసాయాన్ని అందజేస్తున్న శ్రీధర్‌గౌడ్